
# బీసీల భవిష్యత్తు బీసీల చేతుల్లోనే..

### 'కాసాని'ని గెలిపించుకొని పాలనా శక్తిని చాటాలి
### బలహీనవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది బీఆర్‌ఎస్సేనంటున్న బీసీ నేతలు



బీసీలను మభ్యపెట్టడం ఇంకా సాగదని.. కాంగ్రెస్ వంటి ఆధిపత్య వర్గాల పార్టీలను ఓడించే సమయం వచ్చిందని బీసీ వర్గాలు తేల్చి చెబుతున్నాయి. ఎక్కడ బీసీ నిలబడినా గెలిపించే బాధ్యతను బీసీలు తీసుకోవాలని బీసీ నేతలు పేర్కొంటున్నారు. బలహీనవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది బీఆర్‌ఎస్సేనని.. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీసీలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు. బీసీలను అణచివేయాలన్న లక్ష్యంతో బీసీ నాయకత్వాన్ని ఎదగనీయకుండా కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యత, ఓటు దెబ్బ రుచి చూపించాలని పిలుపునిస్తున్నారు. బీసీల భవిష్యత్తు బీసీల చేతుల్లోనే ఉందన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచిస్తున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని బీసీ కులాల బలాన్ని చాటుదామని పిలుపునిస్తున్నారు. లేకపోతే వచ్చే ఐదేండ్లు అగ్ర కులహంకారానికి తలొగ్గి పనిచేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

**- రంగారెడ్డి, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ)**

### జ్ఞానేశ్వర్ గెలుపు.. అభివృద్ధికి మలుపు



చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు.. మన ప్రాంత అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ ఇవ్వడం అభినందనీయం. కుల మతాలు, పార్టీలకు అతీతంగా కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించుకోవాలి. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ జంపులు చేస్తూ ప్రజలను మోసం చేసే బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులను ఎవరూ నమ్మరాదు. **- యూనుస్, తాండూరు**

### బీసీల అభివృద్ధికై జ్ఞానేశ్వర్‌కు ఓటేయాలి



96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి బీసీలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. ఇప్పటివరకు చేవెళ్లలో బీసీలకు ఎంపీ టికెట్ దక్కలేదు. కేసీఆర్ బీసీలను గుర్తించి బీసీల ముద్దుబిడ్డ కాసానికి ఎంపీ అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉన్నది. కులమతాలకు అతీతంగా కారు గుర్తుకు ఓటు వేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి.

**- మోహన్, తాండూరు**

### బీసీల ఐక్యతను చాటుతాం



చేవెళ్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల బలం, ఐక్యతను చాటుతాం. కాంగ్రెస్, బీజేపీలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న రెండు పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారు. బీసీలందరం ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైనది. **- పెద్దోళ్ల ప్రభాకర్, బీఆర్‌ఎస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షుడు**

### జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి చేవెళ్ల అభ్యర్థి, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి బీసీల ఐక్యతను చాటుతాం. ఇదివరకు రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగానే చూసాయి. ఇప్పుడు అలా జరుగనివ్వం. బీసీలు ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది.

**- ఎదిరె రాములు, బీసీ సెల్ బీఆర్‌ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు**

### బడుగు, బలహీన వర్గాల గొంతుక కాసాని



బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచినా చేవెళ్ల పార్లమెంటు ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రంజిత్‌రెడ్డి గెలిస్తే రాహుల్‌గాంధీ భజన చేస్తారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిస్తే మోదీ భజన చేస్తారు. బడుగు, బలహీన వర్గాల అభ్యర్థి గొంతుక పార్లమెంటులో మోగాలంటే కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి. **- పి.అశోక్, వికారాబాద్**

### బీసీల ముద్దు బిడ్డ కాసానిని గెలిపించాలి



బీసీల ముద్దు బిడ్డ, 93 బీసీ కులాలను ఏకం చేసి బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల ఎంపీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. కాసానిని గెలిపించుకుంటేనే తెలంగాణ రాష్ట్రం మనుగడ కొనసాగుతుంది. మన జ్ఞానేశ్వర్ గెలిస్తే చేవెళ్లలో ప్రజల సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నిస్తారు.

**- డి.అశోక్, పట్లూర్, మర్పల్లి**

### ఐక్యంగా నిలబడతాం.. సత్తా చాటుతాం..



వెనుకబడిన వర్గాలంటే కేవలం రాజకీయ పక్షాలకు ఓటు బ్యాంకే కాదు. వారికీ ఆత్మాభిమానం ఉన్నది. పల్లకి మోసే సంప్రదాయానికి తెరదింపి రాజకీయంగా ముందడుగు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. ఎన్నికల్లో బీసీ వర్గానికి చెందిన కాసానికి బీఆర్‌ఎస్ టికెట్ ఇవ్వటం మాపై ఉన్న అభిమానానికి నిదర్శనం.

**- పరికి నిరంజన్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు**

### కలిసికట్టుగా అహంకారానికి సమాధానం చెబుదాం



చేవెళ్ల నియోజకవర్గంలో బీసీ వర్గానికి బీఆర్‌ఎస్ మినహా ఇతర ఏ పార్టీ ప్రాధాన్యత ఇవ్వలేదు. రాజకీయానుభవం కలిగిన సీనియర్ నేత, బీసీ వర్గాల ప్రతినిధి కాసానికి టికెట్ ఇచ్చి వెనుకబడిన వర్గాల పట్ల బీఆర్‌ఎస్ తన చిత్తశుద్ధిని చాటుకున్నది. ఎన్నికల్లో కలిసికట్టుగా బీసీలంతా నిలిచి తమ ఐక్యత పట్ల అహంకారపూరితంగా మాట్లాడే పార్టీలకు, నేతలకు గట్టి సమాధానం చెబుతాం.

**- వాలా హరీశ్‌రావు**

### బీసీల సత్తా చూపిస్తాం



చేవెళ్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చూపిస్తాం. బీసీలంతా ఒక్కటయ్యే మంచి అవకాశం వచ్చింది. బీసీలు చట్టసభల్లో ఉంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల ఓట్లను వాడుకొని గెలుపొందారు. బీసీలు ఏ పార్టీలో ఉన్నా పార్టీలకతీతంగా గెలిపించుకుందాం. **- గిరినందన్‌గౌడ్**

### కాసాని గెలుపుతో బీసీలకు న్యాయం



బీసీలంతా ఏకమై చేవెళ్లలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నది. బీసీల గళం ఢిల్లీలో వినిపించాలంటే బీసీలను పార్టీలకు అతీతంగా గెలిపించుకోవాలి. చేవెళ్ల పార్లమెంట్ పరిధిపై కాసానికి అవగాహన ఉంది. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఒక బీసీ బిడ్డను గుర్తించి టికెట్ ఇవ్వడం సంతోషించదగ్గ విషయం.

**- పబ్బు శ్రీనివాస్**

### జ్ఞానేశ్వర్‌ను బీసీలు గెలిపించాలి



బీసీల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్‌ను బీసీలందరూ కలిసి గెలిపించాలి. గతంలో ఆయన బీసీల అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేశారు. ఆయన చేసిన పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగారు. ఉమ్మడి రంగారెడ్డిజిల్లా చైర్మన్‌గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న నాయకుడు జ్ఞానేశ్వర్. **- అమరేందర్, అత్తాపూర్**

### మద్దతు కూడగట్టి కాసానిని గెలిపించుకుంటాం



జనరల్ స్థానమైనప్పటికీ చేవెళ్ల ఎంపీ సీటును బీసీ నేతకు బీఆర్‌ఎస్ కేటాయించడం హర్షణీయం. ఇంటింటికీ తిరిగి బీసీల మద్దతు కూడగట్టి ఆయనను గెలిపించుకుంటాం. బీసీ యువత 10 రోజులపాటు కష్టపడి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం చేయాలి. బీసీ ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చొరవ తీసుకుంటాం.

**- అజయ్, హైదర్‌గూడ**

### బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి



బీఆర్‌ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు అందుకునేలా మాజీ సీఎం కేసీఆర్ కృషిచేశారు. తెలంగాణ వాణిని ఢిల్లీలో వినిపించాలంటే బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. అన్ని విధాలుగా అనుభవం ఉన్న కాసానిని ఎంపీగా గెలిపించాలి.

**- దామోదర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్, రాంరెడ్డిపల్లి, కులకచర్ల మండలం**

### బీసీ నేతకు పట్టం కట్టాలి



చాలా కాలం తరువాత చేవెళ్ల నుంచి బీసీ నేతకు అవకాశం లభించింది. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. బీసీలకు అన్ని విధాలుగా న్యాయం జరగాలంటే బీసీ నేతను ఎన్నుకోవాలి. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**- గండి లక్ష్మణ్, మాజీ సర్పంచ్, చాపలగూడెం, కులకచర్ల మండలం**



ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ డివిజన్‌లో ఓటువేయాలని కోరుతున్న ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్

## పేదల కష్టాలు తీరాలంటే.. బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

- అధికారం కోసం అమ్ముడుపోయే నాయకులను నమ్మవద్దు
- సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్

బంజారాహిల్స్, ఏప్రిల్ 29 : తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అండగా నిలబడే పార్టీ బీఆర్‌ఎస్ మాత్రమేనని, పేదల కష్టాలు తీరాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్‌తో కలిసి గాయత్రీహిల్స్, ఇందిరానగర్, జవహర్‌నగర్ తదితర బస్తీల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయనకు బీఆర్‌ఎస్ కార్యకర్తలతో పాటు స్థానిక బస్తీలవాసులు ఘనస్వాగతం పలికారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, నాలుగు నెలల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత జనం గోస పడుతున్నారని అన్నారు. తెలంగాణ హక్కులు కాపాడుకోవాలంటే బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని, అధికారం కోసం అమ్ముడుపోయే నాయకులను నమ్మవద్దని సూచించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి పొరపాటు చేశామని జిల్లాల్లో ఓటర్లు అంటున్నారని, వారు చేసిన పొరపాటును గ్రేటర్‌లో చేయవద్దని సూచించారు.

## పజ్జన్నకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం



నారాయణగూడలోని మేల్కోటే పార్కులో వాకర్స్‌కు కరపత్రాలను అందజేస్తున్న హేమలతయాదవ్



బోరబండ వీకర్‌సెక్షన్‌లో బాబానాయక్, యూసుఫ్, నాయకుల ఇంటింటి ప్రచారం..

ఎర్రగడ్డ, ఏప్రిల్ 29 : బీఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ప్రచారం ఊపందుకున్నది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సూచన మేరకు బోరబండ ఎర్రగడ్డ డివిజన్లలో పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులతో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు బస్తీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, కొనసాగిన సంక్షేమ పథకాల గురించి స్థానికులకు వివరించారు. ముఖ్యంగా దళితులు, మైనార్టీల సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఉదాహరణలతో సహా చెప్పారు. గతంలో అధ్వాన్నంగా ఉన్న బోరబండ వీకర్‌సెక్షన్ బస్తీల రూపురేఖలు పూర్తిగా మారటానికి ఎమ్మెల్యే మాగంటి పెద్ద మొత్తంలో నిధులను కేటాయింపజేశారని వివరించారు. బీఆర్‌ఎస్‌కు ఓటేసి పద్మారావు గౌడ్ అధిక మెజార్టీతో విజయం సాధించటానికి సహకరించాలని కోరారు. అందుకు స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. వీకర్‌సెక్షన్‌లో పార్టీ నేతలు బాబానాయక్, మహ్మద్‌యూసుఫ్, మల్లేశ్, రఘు, చిన్నయ్య, లక్ష్మణ్, రాము, దేవమణి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

### నారాయణగూడలోని మేల్కోటే పార్కులో..

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 29 : గత పదేండ్ల కాలంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ జె.హేమలతయాదవ్, బీఆర్‌ఎస్ నేత జె.బాబుయాదవ్ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం నారాయణగూడలోని మేల్కోటే పార్కులో వాకర్స్‌కు కరపత్రాలను పంపిణీ చేశారు.

## రిజర్వేషన్లు రద్దు చేయొద్దు

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 29 : ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేయకుండా ఉండాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవాత్ బహిరంగ ప్రకటన చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు వివిధ రకాలుగా ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో కూడా ప్రచారం వస్తుందని వెంటనే మోహన్ భగవాత్ స్పందించాలని కోరారు. లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## కారు ఢీ.. ఇద్దరికి గాయాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 29 : కారు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. ఎస్‌ఆర్‌నగర్‌లో నివాసముంటున్న పవన్ గచ్చిబౌలిలోని అంతేరా హోటల్‌లో మేనేజర్‌గా పనిచేస్తుంటాడు. అక్కడే క్యాషియర్‌గా పనిచేస్తున్న సురేందర్‌కుమార్‌తో కలిసి ఆదివారం అర్ధరాత్రి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిగ్నల్ దాటుతుండగా కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రచయితలపై దాడి హేయమైన చర్య

ఖైరతాబాద్, ఏప్రిల్ 29 : వరంగల్‌లో జరిగిన సదస్సులో రచయితలపై ఏబీవీపీ దాడి హేయమైన చర్య అని సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం కన్వీనర్, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28న వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో 'లౌకిక విలువలు–సాహిత్యం' అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతుండగా, ఏబీవీపీ నేతలు అందులో చొరబడి పరుశ పదజాలంతో దూషిస్తూ రచయితలపై దాడులకు దిగారన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించడం విచారకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలతో పాటు 7వ గ్యారంటీగా చెబుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణను పకడ్బందీగా చేపట్టాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తమకు సంఘీభావంగా నిలిచిన ప్రజా సంఘాలు, రచయితలు, కవులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సమూహ సెక్యూలర్ రైటర్స్ ఫోరం ప్రతినిధులు డాక్టర్ ఏకే ప్రభాకర్, సూఫీ నరేశ్ కుమార్, స్కై బాబా, శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

### హిమాయత్‌నగర్‌లోని ఎస్‌ఎన్‌రెడ్డి భవన్‌లో..

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 29 : కవులు, రచయితలపై దాడులు చేయడం హేయమైన చర్య అని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలి ఉల్లాఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర అన్నారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్‌ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఏబీవీపీ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎన్.శ్రీకాంత్, శంకర్, సత్యప్రసాద్, శ్రీమాన్ పాల్గొన్నారు.

## దారి కోసం హారన్ మోగిస్తే దాడి

వెంగళరావునగర్, ఏప్రిల్ 29 : బైక్ హారన్ మోగించినందుకు దాడికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్ నగర్ ప్రాంతానికి చెందిన కంచర్ల భరత్ (37) ఆదివారం రాత్రి హౌస్ కీపింగ్ డ్యూటీ ముగించుకున్న తన భార్యతో కలిసి బైక్‌పై ఇంటికి బయలుదేరారు. వీడియో గల్లీ వద్దకు వచ్చేసరికి ఏడుగురు గుంపుగా రోడ్డుకు అడ్డంగా నిలబడి కబుర్లు చెప్పుకోసాగారు. దారి కోసం భరత్ హారన్ కొట్టడంతో అక్కడున్న యాదగిరినగర్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి టోరి జాయ్సన్(34), సెలూన్ షాప్‌లో పనిచేసే యశ్వంత్ (22) అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి తెగబడ్డారు. గాయాలపాలైన బాధితుడు భరత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటు వేసేందుకు ఉచిత వాహన సౌకర్యం

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 29 : పోలింగ్ స్టేషన్‌కు వచ్చేందుకు ఉచితంగా వాహన సౌకర్యం కల్పిస్తున్నట్లు యూసీడీ డీపీఓ వెంకటకిషన్ రావు తెలిపారు. సోమవారం యూసుఫ్‌గూడ సర్కిల్ కళ్యాణ్ నగర్ వెంచర్–3లో స్వీప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్సన్ విత్ డిజేబుల్ (పీడబ్ల్యూడి) ఓటర్లు, 85 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు 'సక్షం' యాప్‌ను సద్వినియోగం చేసుకుని ఓటు వేసేందుకు కదలిరావాలని కోరారు. మే నెల 13 న జరుగనున్న లోక్‌సభ ఎన్నికలలో పోలింగ్ స్టేషన్‌లకు వచ్చేందుకు సంబంధిత యాప్‌లో పేరు నమోదు చేసుకోవాలని.. తద్వారా అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పీడబ్ల్యూడీ ఓటర్లకు, వృద్ధులకు సహాయకులతో పాటు వీల్ ఛైర్‌లు, ప్రత్యేక వాహనాలను ఇంటివద్దకు పంపిస్తామన్నారు. సక్షం యాప్‌ను సద్వినియోగం చేసుకుని పోలింగ్ స్టేషన్‌లకు కదలిరావాలని.. పార్లమెంట్ ఎన్నికలలో వందశాతం ఓటింగ్ నమోదుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## నిమ్స్ ఆఫీసర్లకు సేవా సత్కారం

ఖైరతాబాద్, ఏప్రిల్ 29 : ఉత్తమ సేవలందించిన నిమ్స్ వైద్యశాల సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లను సోమవారం సన్మానించారు. నిమ్స్ ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ జి.చంద్రయ్య, లయన్ డాక్టర్ సూర్యనారాయణ 30 మంది నర్సులకు ఉత్తమ సేవా అవార్డులను అందజేశారు. అవార్డు అందుకున్న వారిలో తేజావత్ కృష్ణ, వినోద లక్ష్మి, వసంత, ఫాతిమా మేరీ, భద్రమ్మ, విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి..

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 29 :మే 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికలలో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని యూసీడీ సీఓలు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాస రావు కోరారు. సోమవారం యూసుఫ్‌గూడ సర్కిల్ బోరబండలో వందశాతం పోలింగ్ కోసం 'స్వీప్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూసీడీ డీపీఓ వెంకటకిషన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు ఎం.సరళ, కార్యదర్శి ఆర్.నిర్మల, 24 మంది ఎస్‌ఎల్‌ఎఫ్ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## ఓటు వేస్తామని ప్రతిజ్ఞ

మణికొండ, ఏప్రిల్ 29 : ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర, నార్సింగి మున్సిపల్ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. పార్లమెంట్ ఎలక్షన్–2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓటు ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో సోమవారం నార్సింగి మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్(ఆర్‌డబ్ల్యుఏ) సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేశ్, ఆర్‌డబ్ల్యుఏ మెంబర్స్ వెంకట్, నరేశ్, లోకేశ్వర్‌రావు, గిరిధర్, కొండల్‌రెడ్డి, ధశరథ్, వినయ్‌కుమార్, మధు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత



ఖైరతాబాద్, ఏప్రిల్ 29 : ఉన్నత విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు 'వాసవి' చేయూతనందించింది. సోమవారం లక్డీకాపూల్‌లోని వాసవి కళ్యాణమండపంలో వాసవి సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 110 మంది బీటెక్, ఎంబీబీఎస్, బీడీఎస్, బీఫార్మసి, ఎంబీఏ, ఎంసీఏ కోర్సు చదువుతున్న విద్యార్థులకు నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్ ప్రొఫెసర్ డాక్టర్ సోమ మహేశ్ కుమార్ ఉపకారవేతనాలను అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా కేంద్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్పూరు రమేశ్, నాచం ప్రభాకర్, కోశాధికారి నరేంద్ర కుమార్, పూర్వ అధ్యక్షుడు ఆలంపల్లి రవికుమార్, జీవితకాలపు ముఖ్య సలహాదారులు మల్లికార్జున్, అశోక్ కుమార్, రాజశేఖర్ గుప్తా, ప్రాజెక్టు చైర్మన్ డాక్టర్ పాండు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

### చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్





రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను సన్మానిస్తున్న డివిజన్ అధ్యక్షుడు పొరెడ్డి ధర్మారెడ్డి

బండ్లగూడ, ఏప్రిల్ 29 : తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత కేసీఆర్‌దే అని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. రాజేంద్రనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నాగేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ధర్మా రెడ్డి తదితరులలో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శివగౌడ్, నరేందర్, యాదమ్మ, యాదవ్, ప్రీతంరాజ్, నవీన్‌కుమార్, సాయిపుంజల, మనిరా, సుజాతగౌడ్, జబీన్, మంజుల పాల్గొన్నారు.

# సమష్టిగా పనిచేద్దాం.. జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం

### ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్



మణికొండలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

మణికొండ, ఏప్రిల్ 29 : కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బుద్దొల్ శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. బూత్ లెవల్ కమిటీ మెంబర్స్ లిస్టులు తయారు చేసి ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ నేతలకు ప్రజలు తగు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి బడుగు బలహీన వర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలుపు కోసం మణికొండ బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి పురుషోత్తం, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్ ముదిరాజ్, మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మణికొండ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, తదితరులు పాల్గొన్నారు.